వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న రమణారావు

వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డ్ సభ్యునిగా నియమితులైన నంగవరం సర్పంచ్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావును మంగళవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయ కుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు తదితరులు సత్కరించి అభినందించారు. కార్యక్రమలో మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, నేరేడుమిల్లి శ్రీను, పం^మట రాజేష్, నాగాబత్తుల రాజ్ కుమార్,గుత్తాల రాజమోహన్, పరమట జాన్ తదితరులు ఉన్నారు.

భూగర్భ జలాలపై సమీక్ష

పాల్గొన్న కలెక్టర్ శుక్లా, అధికారులు

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో భూగర్భ జలాల లభ్యత స్థితిగతులపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సమీక్ష నిర్వహించారు. మంగళవారం జిల్లాస్థాయి భూగర్భ జలాల సమన్వయ కమిటీ సమావేశం నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జల శాస్త్రవేత్త రవికుమార్ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో భూగర్భ జలాల లభ్యత స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్విఫైర్ మ్యాపింగ్ అనేది భూగర్భ జల సంబంధమైన రసాయన క్షేత్ర ప్రయోగశాల విశ్లేషణల కలయికతో జలాశయాలలో భూగర్భ జలాల పరిమాణం, నాణ్యత స్థిరత్వాన్ని వర్గీకరించడానికి వర్తించే ప్రక్రియ అని తెలిపారు. వివిధ హైడ్రోజి యోలాజికల్ సెట్టింగ్‌లలో అక్విఫర్ మ్యాపింగ్ ద్వారా భూగర్భ జలాల యొక్క ఖచ్చితమైన సమగ్రమైన సూక్ష్మ-స్థాయి చిత్రం ఈ సాధారణ-పూల్ వనరుకోసం తగిన స్థాయిలో బలమైన భూగర్భజల నిర్వహణ ప్రణాళికలను రూపొందించడానికి వాటి అమలుకు అనుమతిస్తుందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి భద్రత, మెరుగైన నీటిపారుదల సౌకర్యం నీటి వనరుల అభివద్ధిలో స్థిరత్వాన్ని సాధిం చడంలో ఎంత గానో సహాయ పడుతుం దన్నారు సంఘం భాగస్వామ్యం నోడల్ అధికారులు అక్విఫెర్ మ్యాప్‌ల తయారీలో పూర్తిగా పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహ కారం మద్దతుతో జలాశయ నిర్వహణ ప్రణాళికలను అభివద్ధి చేయాల న్నారు. ఆక్విఫర్ మ్యాపింగ్ వ్యాయామం లక్ష్యాలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రయో జనాల గురించి శాస్త్రవేత్త రవికు మార్ విశదీకరించారు ఈ అం శాలపై సమాజానికి అవగాహన కల్పిం చాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఉప్పునీరు ఎక్కడ మంచి నీరు లభ్యత ఉందో ఈ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా సులభంగా గుర్తించవచ్చునన్నారు. కార్యక్రమం అమ లుకై భూగర్భ జలాలు, నీటిపారుదల, తాగునీరు, వ్యవసాయం, అడవులు సంబంధిత శాఖల ప్రతినిధులతో జిల్లా ప్రభుత్వ భూగర్భ జలాల అధికారులు సమన్వయ కమిటీ లుగా ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వసంతరాయుడు, భూగర్భ జల శాఖ డిడి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎన్‌వి.కృష్ణారెడ్డి, సిపిఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ శివశంకర్ ప్రసాద్, జెడి మత్స్య శాఖ షేక్ లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష తొలగించేందుకు కృషి

ప్రజాశక్తి -మండపేట

మండపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా, వైద్య సిబ్బంది

సమాజంలో లింగ వివక్షత, అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఇఒ నాయుడు రామచంద్రరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డ్వాక్రా ఎపిఎం రవిరాజా, సిసి దేవుడు, పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా ర్యాలి నిర్వహించారు. ఎంపిపి అంబటి భవాని ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కిషోర్ బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితునికి పింఛను అందజేత

ప్రజాశక్తి-అయినవిల్లి

బాధితునికి పింఛను అందజేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

విలస -2 గ్రామ సచివాలయ పరిధిలో దొంగ వెంకట కార్తిక్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. బాధితునికి మంజూరైన రూ.10వేల పింఛనును పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు చేతులు మీదుగా మంగళవారం అందించారు. స్థానిక సర్పంచ్ కుసుమ లిల్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి విజయలక్ష్మి, ఎంపిడిఒ తాడి వెంకటా చార్యులు, ఉత్తరమూడి సర్పంచ్ వార జయసావిత్రి, గుత్తుల నాగ బాబు, కుడిపూడి విద్యా సాగర్, కార్యదర్శి బొర్రా ఆది శంకరం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీలు తనిఖీలు నిర్వహించాలి

ప్రజాశక్తి -అమలాపురం

విజిలెన్స్ కమిటీలు సమర్థవంతంగా తనిఖీలు నిర్వహిస్తూ చట్టాన్ని బలోపేతం చేయాలని ని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ్ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నందు కమిటీ సభ్యులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సోమవారం ఆకస్మిక పర్యటనలలో గుర్తించిన అంశాలపై దిద్దుబాటు చర్యలు నిమిత్తమై సమీక్షించారు. ప్రధానమంత్రి మాతత్వ వందన యోజన ఆహార భద్రత చట్టం 2013 ప్రకారం వివిధ సెక్షన్ల పై అవగా హన పెంపొందించుకోవాలన్నారు. సివిల్ కోర్టులు మాదిరిగాను కమిషన్ సభ్యులకు అధికారాలు ఉన్నాయన్నారు రాష్ట్ర ఆహార కమిషన్ జిల్లా యంత్రాంగాలను ఏ విధమైన భయాందోళనకు గురి చేయదన్నారు. కిచిడీలు తీసివేయడం ఎండిఎం లో మార్పు లు మెనూలో చేర్పులు మార్పులు ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో అధికార యంత్రాంగం స్పందన బాగుందని కోనసీమ జిల్లాలో ఆహార భద్రతా చర్యలు సంతప్తికరంగా ఉన్నాయన్నారు. ప్రతి నాలుగు నెలలకు కమిషన్ జిల్లాలను సందర్శించి అమలుతీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పథకం ద్వారా సంబం ధించి ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ కమీషన్ సూచించిన అంశాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి నూటికి నూరు శాతం పురోగతి సాధిస్తామని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పై ఉందని సూచించారు. కార్యక్రమంలో కమిషన్ ఉపసంచాలకులు సురేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ తులసి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.పాపారావు, డిఇఒ ఎన్‌వి.రవి సాగర్, ఐసిడిఎస్ పీడీ. సత్యవాణి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి.జ్యోతిలక్ష్మి దేవి పౌరసరఫరాల డిటిలు, ఎంఇఒలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

వీరలక్ష్మికి బ్యాగ్ అందజేస్తున్న సర్పంచ్

వ౦౦౦ ^మళ్ల గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువు తున్న ఓలేటి వీరలక్ష్మి స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని స్థానిక సర్పంచ్ కాశే రాజబాబు అభినందించారు. పంచాయతీ నిధులు నుంచి రూ. 4వేలతో బ్యాగ్ తదితర సామగ్రిని వీరలక్ష్మికి, పోటీల్లో పాల్గొనేందుకు ప్రయాణం ఖర్చుల నిమిత్తము వీరలక్ష్మి తల్లిదండ్రులకు రూ.2వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శివ రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కష్ణవేణి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు వెంకటరమణ, హైస్కూలు హెచ్‌ఎం టి. గోవిందా, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ మోడల్ పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి -కొత్తపేట

ఆవిష్కరిస్తున్న జెడ్‌పిటిసి సభ్యురాలు రమాదేవి తదితరులు

యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ పేపర్లు జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి మంగళవారం ఆవిష్కరిం చారు. ఆమె మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్ ఉపయోగకరం ఉంటుందన్నారు. విలువైన మోడల్ పేపరు రూ.60 లకు యుటిఎఫ్ అందించడం అభినందనీయమన్నారు తొలుత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని జెడ్‌పిటిసి సభ్యురాలు, యుటిఎఫ్ నాయకులు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై.మురళి, మండల శాఖ అధ్యక్షులు ఎమ్.రవి, ప్రధాన కార్యదర్శి డి.విజయ కష్ణ, సహధ్యక్షులు పి.భాస్కర శాస్త్రి, ట్రెజరర్ కుమార్, మాజీ అధ్యక్షులు ఎమ్‌వివి.సత్య నారాయణ, మహిళా సభ్యులు వై.జయవతి, కె.మల్లేశ్వరి, ఎ.మణి కుమారి, కెపిసిహెచ్.సూర్యారావు, చోడే మూర్తి, జి.శ్రీనివాస్, బి. శ్రీరామకృష్ణ, ఎమ్.ఏసేబు, తదితరులుపాల్గొన్నారు.

ఆరుబయటే ఉన్న విద్యార్థినుల సైకిళ్లు

సైకిల్ షెడ్ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి -మండపేట

ద్వారపూడి జెడ్‌పి బాలిక ఉన్నత పాఠశాల్లో చదువుతున్న విద్యార్థినిలు సైకిళ్ల పెట్టుకునేందుకు షెడ్ లేక ఆరుబయటే ఉంచుతున్నారు. ఎండకు ఎండి, వానకు తడిచి సైకిళ్ల పాడవుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. సైకిల్ షెడ్ ఏర్పాటుచేయాలని అధికారులకు విన్నవించారు. దీనిపై ఎంఇఒ నాయుడు రామచంద్రరావును వివరణ కోరగా సైకిల్ షెడ్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు ఉండ వని, దాతలు సహకరిస్తే నిర్మించవచ్చన్నారు.

కో ఆప్షన్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో పాస్టర్ల క్రిస్మస్ వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ గ్రేస్ విక్టర్, అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు ప్రసంగించారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులను పాస్టర్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో అమలాపురం మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు బెందుకూరి బిల్లీ జాన్సన్, ప్రభుకుమార్, జోషఫ్, యాకోబు జాన్, పృథ్వీ, యు.ప్రసాద్ , జి.జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిలంకలో 'ఇదేమి ఖర్మ '

ప్రజాశక్తి -అయినవిల్లి

టిడిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పొట్టిలంకలో మంగళవారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్ గంటి హరీష్ మాధుర్, మాజీ జెడ్‌పిఛైర్మన్ నామన రాంబాబు మాట్లాడారు. కార్యక్రమాలలో నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నేతల నేత్రాలన్నీ... విలువైన భూములపైనే ఉంటే...ఇక నిఘాలపై ఏం ఉంటుంది...?

అంబేద్కర్‌కు ఘన నివాళి

వడ్డిగూడెంలో దుప్పట్లు, నిత్యావసరాలు అందజేస్తున్న కువైట్ ఎన్నారై గ్రూప్

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని జిల్లాలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అమలాపురం స్థానిక కలెక్టరేట్‌లో అంబేద్కర్ 66వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జెసి ధ్యానచంద్ర, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** పినిపే విశ్వరూప్ ఫాలోవర్స్ కువైట్ ఎన్నారై గ్రూప్ మోక సువర్ణ రాజు ఆర్థిక సాయంతో వికలాంగునికి నిత్యావసరాలు, పేదలకు దుప్పట్లు అందజేశారు. స్థానిక వడ్డిగూడెంలో నగభేరి కృష్ణమూర్తి స్వగృహంలో కోనసీమ వికలాంగుల గౌరవ అధ్యక్షులు వంటెద్దు వెంకన్నాయుడు, 17వ వార్డు కౌన్సిలర్ దొమ్మటి రాము ఆధ్వర్యంలో కృష్ణ మూర్తి చేతుల మీదుగా అదే వార్డుకు చెందిన వికలాంగుడు పేరాబత్తుల ధర్మరావుకి 25 కేజీల బియ్యం, రూ.2వేలు నిత్యవసర వస్తువులు అందజేశారు. వడ్డి గూడెంలోనీ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోనసీమ వికలాంగుల సేవా సంఘం అధ్యక్షులు నాగవరపు పరుశురాముడు నాయ కులు బొంతు శ్రీనివాస్, పెట్ట సత్యనారాయణ, ముంగర ప్రసాద్, నందిక సిద్ధార్థ్,సైదులు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభంలోని పూసలపాడు వద్ద పార్టీ శ్రేణులతో కలిసి 11వ రోజు పాదయాత్రలో ఉన్న ఎంఎల్ఎ చిర్ల తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, మండల కాపు సంఘ అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, నేతలు పాల్గొన్నారు. **మండపేట** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏడిదలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎడ్ల వెంకట్రావు అన్నారు. జై భీమ్ యూత్, సహాయ హెల్పింగ్ హ్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు యడ్ల సత్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరి, వైద్యులు సుబ్బారావు, జై భీమ్ నాయకులు గంటా భాస్కరరావు, బూరిగ జాని, అందుకూరి రవి, పాలింగి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలో పోలమ్మ చెరువు గట్టున అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించినారు ముమ్మిడివరం మండలం సిఐటియు కార్యాలయం వద్ద అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాము బాలయ్య, కెవిపిఎస్ మండల కమిటీ సభ్యులు జనిపల్లి జనార్ధన్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.సూర్యనారాయణ, కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్, విపర్తి మోహన్ రావు,డి.వి.రాఘవులు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** మలికిపురం అంబేద్కర్ పూలే భవనం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాట్రేనికోన** మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోనూ ప్రభుత్వ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **కొత్తపేట** స్థానిక పాత్ బస్టాండ్ సెంటర్లో బండారు సత్యానందరావు ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నందు బిసి నాయకులు ఆయా కార్యాలయాల్లో అధికారులు గ్రామాల్లో స్థానిక నాయకులు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. **అయినవిల్లి** ముక్తేశ్వరం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **రామచంద్రపురం** యర్ర పోతవరంలో సర్పంచ్ పిల్లి రాంబాబు ఆధ్వర్యంలో, రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అంబటి భవాని, ఎంపిడిఒ కీర్తి స్పందన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. **కపిలేశ్వరపురం** మండలంలోని అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్, అధికారులు

ఏడిదలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరం

అంబేద్కర్‌కు నివాళిఅర్పిస్తున్న య ర్రపోతవరం సర్పంచ్ తదితరులు

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

బాధితులకు అండగా కొండేటి ఫౌండేషన్

ప్రజాశక్తి - అంబాజీపేట

బాధితులకు అండగా కొండేటి ఫౌండేషన్ నిలుస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ చిట్టిబాబు తనయుడు కొండేటి వికాస్ పేర్కొన్నారు. అనారోగ్యానికి గురైన కె.పెదపూడి గ్రామ వాలంటీర్ తల్లికి కొండేటి ఫౌండేషన్ తరపున రూ.5 వేలు, మండల వాలంటీర్ జెఎసి తరపున సమకూర్చిన రూ.10 వేలను అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఎంపిపి డి.వెంకటేశ్వరరావు, ఎంఎల్ఎ సోదరుడు, తనయుడు, కె.వెంకటేశ్వరరావు, వికాస్‌ల చేతుల మీదుగా వాలంటీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి నేతల నాగరాజు, నాగవరపు నాగరాజు,కడలి సుబ్రహ్మణ్యం, కోట విజయరాజు, వాకపల్లి శ్రీనివాసరావు, నాగాబత్తుల శ్రీను, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బిసిల హక్కులను అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి - కొత్తపేట

రాజ్యాంగం బిసిలకు కల్పించన హక్కులను అమలు చేయాలంటూ జిల్లాలో బిసి సంఘాల నాయకులు అదికారులకు వినపత్రాలు అందించారు. కొత్తపేటకు చెందిన టిడిపి బిసి సెల్ నాయకులు సోమవారం ఆర్‌డిఒ ఎం.ముక్కంటికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎన్‌టిఆర్ హయాంలో బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం దాన్ని 10శాతానికి కుదించిందన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిల మాటనే మరిచిందన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇప్పుడు మళ్లీ బిసిల జపం చేస్తున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే బిసిలకు దామాషా ప్రకారం నిధులు, విధులు హక్కులను నిష్పక్షపాతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేతా శ్రీనివాసరావు, కాసా విజయసాగర్, గుబ్బల మూర్తి, వై.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మంగళవారం మండల పరిషత్ కార్యాలయాల్లో గ్రామాల అభివృద్ధికి చేపట్టివ లసిన ప్రణాళిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.
రామచంద్రపురం 2030 నాటికి అన్ని గ్రామాల్లోని అభివృద్ధి జరగాలనే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందనిపని రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని అన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిపిడిపి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కీర్తి స్పందన, ఎఒ సిహెచ్ వి. సుబ్రహ్మణ్యం, ఇఒపిఆర్‌డి సలట్ రాజు, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, గ్రామాల సర్పంచులు యల్లమెల్లి సతీష్ కుమారి, పివివి.రమణ. వి. సూరిబాబు. అనిశెట్టి రామకష్ణ, కొత్తపల్లి అరుణ, పలు గ్రామాల కార్యదర్శులు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.**ఆలమూరు** గ్రామాల అభివృద్ధికి పంచాయతీల ప్రణాళికలు రూపొందిస్తూ ప్రగతి సాధించాలని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, తహశీల్దార్ జి.లక్ష్మిపతి అన్నారు. జిపిడిపి 2023 - 24 ప్రణాళికలపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఎం.పోశమ్మ, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ రామ్ స్వరూప్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, ఎపిఎం ధనరాజు, గ్రామాల ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** గ్రామాల అభివృద్ధిపై మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు అధ్యక్షతన జరిగిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్‌లు సలాది ఊర్మిళాదేవి, జొన్నాడ శ్రీ దుర్గ, వాకపల్లి ఈశ్వరి, పెయ్యల రాజ్ కుమార్, యర్రంశెట్టి రామచంద్రరావు,చిక్కం పెదబాబు తదితరులు పాల్గొన్నారు.**కపిలేశ్వరపురం** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన జిపిడిపి శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కపిలేశ్వరపురం, తాతపూడి ,కోరుమిల్లి ,మాచర, కేదార్లంక, అద్దంకివారిలంక, గ్రామాల సర్పంచ్ లకు తదితరులకు శిక్షణ నిర్వహించారు. **కాట్రేనికోన** ప్రజల భాగస్వామ్యంతో అందుబాటులో ఉన్న వనరులతో, గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కాట్రేనికోన ఎంపిడిఒ కె.కామేశ్వరరావు కోరారు. కాట్రేనికోన ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళిక మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. **మామిడికుదురు** గ్రామాలలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్ధిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని ప్రగతి సాధించాలాని ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిపిడిపి శిక్షణా కార్యక్రమమలో ప్రసంగించారు. నగరం, మామిడికుదురు, మొగలికుదురు, గెద్దాడ, ఈదరాడ, మాకనపాలెం గ్రామాల సర్పంచ్ లకు ఎంపిటిసి సభ్యులకు, కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది కి, విఆర్‌ఒలకు శిక్షణ నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మామిడికుదురు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న రామచంద్రపురం ఎంపిపి భవాని

సభలో మాట్లాడుతున్న జి.అగ్రహారం సర్పంచ్ రాము

ప్రజాశక్తి
www.prajasakti.com

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నిడసన మెట్ట శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అంగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను మంగళవారం వెల్లడించారు. ఈ నెల 5న నిడసనమెట్ట శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన దొంతంశెట్టి పోసియ్య, దొంతంశెట్టి శ్రీనివాస్, మండపేట మండలం మారేడుబాకకు చెందిన చోడి నాగరాజు, కడియపులంకకు చెందిన ఈలి శ్రీనివాస్‌లను అరెస్టు చేశామని తెలిపారు. మరికొందరు పరారయ్యారన్నారు. నిందితుల నుంచి రూ.19,650 నగదును, 5 సెల్ ఫోన్లు, 5 బైకులను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

చెట్టు నరికివేతపై కేసు నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎలాంటి అనుమతులు లేకుండా దేవస్థానం చెట్టు నరికివేతపై సోమవారం అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పడమర ఖండ్రిక శ్రీ ఖణ్వలింగేశ్వర స్వామి ఆలయ పరిదిలోని చంద్ర చెట్టును అనుమతి లేకుండా పసుమర్తి వీరభద్రరావు చెప్పడంతో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కుడుపూడి సత్యనారాయణ నరికి వేశాడు. నరికిన చెట్టు భాగాలను తన ట్రాక్టర్ పై చల్లాబత్తుల ధనరాజు తరలించారు. దీనిపై ఇఒ రామలింగం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

కళ్యాణ మండపం స్థలం కబ్జా అవాస్తవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని కాపు కళ్యాణ మండపానికి సంబంధించిన భూమిని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు కబ్జా చేశారని వేగుళ్ల లీలాకృష్ణ చేసిన ఆరోపణలు అవాస్తవమని కాపు సంఘం నాయకులు అన్నారు. ద్రాక్షారంలోని కళ్యాణ మండపం స్థలంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాగాపు అమ్మిరాజు మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా లీలాకృష్ణ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. కాపు వన సమారాధనలో కళ్యాణ మంటపం నిర్మాణానికి తాను ఎప్పుడూ సిద్ధమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వాస్తు సరిగా లేకపోవడంతో మండపం నిర్మాణం ఆలస్యమైందన్నారు. పెమరెడ్డి మురళీకృష్ణ మాట్లాడుతూ కాపులు సొంత వ్యవహారాల్లో లీలాకృష్ణ జోక్యం చేసుకుంటే ఊరుకోబోమన్నారు. ఆరోపణలు వెనక్కి తీసుకోకుండా ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ లీలాకృష్ణా ఆరోపణలు అవాస్తవమని అతను క్షమాపణ చెప్పకుంటే వచ్చే ఎన్నికల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, రావూరి సుబ్రహ్మణ్యం, జడ్‌పిటిసి సభ్యులు మేర్నీడి వెంకటేశ్వరరావు, అన్నయ్యపేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిల సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

విజయవాడలో జరిగే బిసిల సభను జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షులు బొంతు సత్యశ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి బిసిలే వెన్నుముఖ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు, వైస్ చైర్మన్ రెడ్డి హేమసుందరి, శ్రీమన్నారాయణ కౌన్సిలర్లు గంజా శ్రీను, డాక్టర్ పాణి రాయుడుచిన్న, కాండ్రేగుల త్రిమూర్తులు, వైసిపి పట్టణ బిసి సెల్ నాయకులు ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

1.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో మంగళవారం సాయంత్రం నాటికి 1,36,471 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జెసి ఎన్.భరత్‌తేజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్‌లో 3.23 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకూ 26,416 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించామని తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.33.33 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని తెలిపారు. ధాన్యంలో తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించరు. గన్నీ బ్యాగ్స్ వినియోగ ఛార్జీలు రూ.3.39, హమాలీ ఛార్జీలు క్వింటాకు రూ.22, రవాణా ఛార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కొనుగోలులో ఏవైనా సందేహాలుంటే జిల్లా కార్యాలయం 8309487151, లేదా 08832940788 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ ముక్కంటి కృషి అభినందనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మంగళవారం కొత్తపేట రెవెన్యూ కార్యాలయంలో ఈ మేరకు ఆర్‌డిఒను అభినందించి జ్ఞాపికను బహూకరించారు. సారా పంటను రైతుల నుంచి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు జమ చేశారని రాంబాబు తెలిపారు. ఆర్‌డిఒ కృషి తోనే ఇది సాధ్యమైందన్నారు. అలాగే తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎఒ లక్ష్మీలావణ్య, డిటి జానకిరాఘవ, ఆర్‌బికెల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఇంటర్నల్ కమిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మహిళా రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయవాది జి.సునీల్‌కాంత్‌కుమార్, ఎ.దుర్గాదేవి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. విద్యార్థులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప, డాక్టర్ కృష్ణవేణి, డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ జెడి.వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాడు-నేడు పథకం ద్వారా రూ.25.59 కోట్ల ఖర్చుతో వివిధ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. ఈ పనుల ప్రగతిపై ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు. కాకినాడలో 49 పాఠశాలల్లో 61 తరగతి గదుల్లో వివిధ అభివృద్ధి పనులు మంజూరైనట్టు కమిషనర్ చెప్పారు. మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.4కోట్లు రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసిందన్నారు. విడుదలైన నిధులతో ప్రతిపాదిత పనులను 15 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్ఇ పి.వెంకటరావు, పలువురు డిఇలు, ఎఇలు, అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్స్‌ను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి - కాకినాడ

-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాపరెడ్డి, సభ్యులు జె.కృష్ణకిరణ్ మంగళవారంజగన్నాథపురం ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం నెం-1, ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతిగృహం, ప్రభుత్వ ఎస్‌సి వసతి గృహాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం నెం-1 ప్రాంగణంలో ఈ మూడు హాస్టళ్ల విద్యార్థులతో సమవేశం నిర్వహించారు. మెనూ, ఇతర సౌకర్యాలు, సమస్యలపై విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసు కుంటూ చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

ప్రజాశక్తి - కాకినాడ

యూనివర్శిటీల్లో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఆదేశించారు. జెఎన్‌టియుకెలో చేపడుతున్న కార్యాక్రమాలపై విసి కాన్ఫరెన్స్ హాల్లో విసి జివిఆర్.ప్రసాదరాజు, యూనివర్శిటీ డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌తో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలోని అనుబంధ కళాశాలలు గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనుబంధ కళాశాలల నుంచి పెండింగ్ బకాయిల వసూలుపై అధికారులను అభినందించారు. నూతన జాతీయ విధానానికి అనుగుణంగా 2023-24లో మరింత పకడ్బందీగా యుజి, పిజి కోర్సుల పాఠ్య ప్రణాళికను రూపొందించాలన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలతో చేసుకున్న ఒప్పందాలను అనుసరించి కోర్సులను మరింత బలోపేతం చేయాలన్నారు.

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

ఇక్కడి నుంచే కాకుండా విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి కూడా విద్యార్థులు జెఎన్‌టియుకెలో చేరేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల విభాగంలోని స్పాట్ ఎవాల్యుయేషన్ మోనిటరింగ్ సిస్టము, పిహెచ్‌ఎ ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను మరింత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వీయ ప్రాజెక్టు, కన్సల్టెన్సీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకుని ఆర్థిక అవరోధాలను అధిగమించాలన్నారు. యూనివర్శిటీ, నరసారావుపేటలోని యుసిఇఎన్ కళాశాలలో చేపడుతున్న భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అలూమినీ ఆడిటోరియంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్. సుమలత, జెన్‌టియుజివి రిజిస్ట్రార్ జి.స్వామినాయుడు, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

లింకు డాక్యుమెంట్ పోయినది

శీరం సూర్యకుమారి, భర్త: మధుసూదన రావు, బురుగుంట చెరువు వద్ద, మండపేట, కోనసీమ జిల్లా అను వారు వారి ఆస్థి తాలూకా **దస్తావేజు నెం. 1176/2008ను** జిరాక్సు తీసుకొనుటకు కలువ పువ్వు సెంటర్‌కు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో పోగొట్టుకున్నాను. కావున పై దస్తావేజు ఎవరికైనా దొరికినచో పై అడ్రసు నందు గాని **సెల్ నెం. 90593 55554** నెంబరుకు గాని తెలియజపరచగలరు.

క్విజ్ పోటీలతో ప్రతిభ వెలికితీత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం ఆనం కళాకేంద్రంలో రిలయన్స్ ఫౌండర్ చైర్మన్ ధీరుబాయ్ అంబానీ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. 10 ఏళ్లుగా ఈ పోటీలను నిర్వహిస్తున్న రిలయన్స్ యాజమాన్యాన్ని అభినందించారు. పోటీ సమాజంలో ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవాలన్నారు. సబ్జెక్టులు వారీ ఆయా శాస్త్రాలను తెలుసుకునేందుకు పుస్తక పంతనం ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని 160 ఉన్నత పాఠశాలల నుంచి 640 విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు డిఇఒ ఎస్.అబ్రహం బహుమతులు అందించారు. మండపేటలకు చెందిన గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.నీహారిక, టి.హరీష్ విజేతలుగా నిలిచారు. వీరికి రూ.32 వేల విలువైన రెండు ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కాతేరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు టి.విజయ్, జి.నవీన్‌లకు రెండు ట్యాబ్‌లను అందించారు. తతీయ స్థానంలో నిలిచిన 8 మంది విద్యార్థులకు సైకిళ్లను, జనరల్ నాలెడ్జిలో ప్రతిభ చూపిన 50 మందికి వాటర్ బాటిల్స్, మొత్తం క్విజ్ పోటీలో పాల్గొన్న 640 మంది విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్, సర్టిఫికేట్స్ అందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు రవాణా ఛార్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు హెచ్‌ఆర్ హెడ్ వి.శ్రీనివాసరావు, సిఎస్‌ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు ఐ.సత్యశ్రీనివాస్, పి.వెంకట్రావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.కృష్ణారావు, ఎస్.కృష్ణమూర్తి, ఎమ్‌డి హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

పాస్‌పోర్టు పోయినది

కొండేపూడి చిలకమ్మ, భర్త: కొండేపూడి భవాని ప్రసాద్, ఇం.నం. 5-111/1, అంబేద్కర్ కాలనీ, హరిజనపేట, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, కాల్దారి గ్రామ కాపురస్తులు, నా తాలూకు ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం. **G0822664రు** గలది నవంబర్ నెలలో కాల్దారి నుండి ఉండ్రాజవరం వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు అందించగలరు.

కొండేపూడి చిలకమ్మ
భర్త: కొండేపూడి భవాని ప్రసాద్,
ఇం.నం.5-111/1, అంబేద్కర్ కాలనీ,
హరిజనపేట, కాల్దారి,
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా.
పిన్: 534 329. సెల్ 99895 20956

భవిష్యత్తు అంతా కంప్యూటర్ మయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

భవిష్యత్తు అంతా కంప్యూటర్‌పైనే ఆధారపడి ఉంటుందని అశ్వ ఇన్ఫో సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.అవినాష్‌బాబు అన్నారు. సోమవారం ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం, అశ్వ ఇన్ఫోసిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్క్‌షాపునకు అవినాష్‌బాబు గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునికతలో భాగంగా ప్రపంచం మరింత వేగవంతంగా మారుతుందన్నారు. దానికి తగ్గట్టుగా కోర్సుల్లో కూడా అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి తగ్గట్టుగా విద్యార్థులు కూడా అందుకు అనువైన కంప్యూటర్ కోర్సుల్లో పరిజ్ఞానం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శాఖాధిపతి కె.శారద మాట్లాడుతూ త్వరలోనే విద్యార్థులకు ఉపయోగకరమైన సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తామన్నారు. కంప్యూటర్ రిసోర్స్ పర్సన్ వి.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీ పరంగా వస్తున్న మార్పులుపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గొల్ల శరత్‌బాబు, జివి.రమణ, కెవి.రాజేష్ తదిరులు పాల్గొన్నారు. కెబిఆర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 14/2021

బిట్వీన్:
కొత్తపల్లి పనసరామన్న చౌదిరి, తండ్రి: వెంకటరావు, వయస్సు 50 సం॥లు, డో.నెం. 2-105, పాణింగపల్లి, కె.గంగవరం మండలం.
...వాది

అండ్

రెడ్డి రాంబాబు, తండ్రి: రెడ్డి సూర్యారావు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 6-67, రాయిచెరువు, R/o. బాపనయ్య చెరువు, వెంకటాయపాలెం, రామచంద్రాపురం మండలం.
...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది **ది.28-12-2022న ఉదయం గం॥ 10:30 ని॥లకు, స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలయును.** లేనిచో వారి పరోక్షమున తీర్మానించబడును.

రామచంద్రపురం, **అల్లం గనిరాజు**
01-12-22. అడ్వకేట్, రామచంద్రపురం.

హ్యాండ్ బాల్ విజేత గుంటూరు

ముగిసిన బాలికల హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ జిల్లా సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రెండు రోజులుగా నిర్వహించిన బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో గుంటూరు జట్టు విజయం సాధించింది. క్యాంపు ఫైర్, నృత్యాలతో క్రీడాకారులు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఫైనల్స్‌లో నంధ్యాల, గుంటూరు జిల్లాల జట్లు పోటీ పడ్డాయి. నంధ్యాలపై 5 పాయింట్ల తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో నంద్యాల, తృతీయ స్థానంలో నెల్లూరు, నాల్గవ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాల జట్లు నిలిచాయి. విజేతలకు ముఖ్యఅతిథులు ఎపి ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.పద్మనాభం, రాష్ట్ర హ్యాండ్‌బాల్ కార్యదర్శి ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ గోకిన సుమిత్రదేవి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ బహుమతులను అందజేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు సోమవారం రాత్రి క్యాంప్ ఫైర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పీడీ సునీల్ దేశాయి, టివిఎస్.రంగారావు, ఎండివి.ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.లక్ష్మణరావు, అన్ని జిల్లాలకు చెందిన పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రోఫీతో గుంటూరు జట్టు

IN THE COURT OF THE 4TH ADDL. DISTRICT & SESSIONS JUDGE : KAKINADA
A.S. No. 97/2019

Between:
VAKADA NAGA LAKSHMI ...Appellant
and
S. ANUPAMA & OTHERS ...Respondents

Respondents:
R2) GANTASALA PARVATHAMMA
W/o. Satyanarayana Murthy,
D.No. 16-23-34, Dairy Farm Center,
Sambamurthy Nagar, Kakinada.
R3) KADIMISETTI VENKATESWARA RAO
S/o. Someswara Rao,
D.No. 16-23-31, Dairy Farm Center,
Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు అప్పీలులో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 27-12-2022** తేదీనాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి వీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ
ది.06-12-2022 సెల్: 9849170270

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్లు **1. శ్రీమతి సింహాద్రి శ్రీదేవి,** W/o. లేటు సత్యనారాయణమూర్తి, **2. సింహాద్రి మణికంఠ స్వామి,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, **3. సింహాద్రి నాగేంద్రబాబు,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, R/o. చిన్నాయిగూడెం, దేవరపల్లి మండలం నివసిస్తున్న నా క్లయింట్లు యొక్క ఒరిజినల్ దస్తావేజులు **1. డాక్యుమెంటు నెం. 2028/2009,** Dt. 24-6-2009, R.S. No. 589, Ac. 10.81 తాలూకు విక్రయ అగ్రిమెంటుతో కూడిన GPA దస్తావేజు, **2. డాక్యుమెంటు నెం. 1711/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.00 తాలూకు విక్రయ దస్తావేజు, **3. డాక్యుమెంటు నెం. 1712/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.81 cents విక్రయ దస్తావేజు వెరశి పై మూడు ఒరిజినల్ దస్తావేజులు పై వారులు ముగ్గురు ది. 28-11-2022వ తేదీన చిన్నాయిగూడెం నుండి దేవరపల్లి బ్యాంకు పనిపై ఆటోలో వెళ్ళగా ఆటో దిగి చూసుకోగా సదరు డాక్యుమెంట్స్ కవరు కనబడలేదు. నా క్లయింట్లు ముగ్గురు మరియు ఆటో డ్రైవర్ కలసి వెతికినాను. కనిపించి యుండలేదు. కావునా సదరు కవరు దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

టి.ప్రభాకరరావు, B.A., B.L.,
అడ్వకేట్, కొవ్వూరు
సెల్: 98487 29919

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No. 380/2021 in O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Petitioners
And
Murari Vijayalakshmi and 7 others ...Respondents

Respondent No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో Petitioners అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు Petition లో Respondents అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Temporary Injunction నిమిత్తం Petition దాఖలు చేసినారు. సదరు పై నెంబరు I.A లో మీరు మూడవ రెస్పాండెంట్ Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపించిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో మీకు నోటీసు జారీ చేయటం అయినది. కావున సదరు పై నెంబరు I.A పై ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Petitioners
Machilipatnam

'ఉపాధి' పనులను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 18 పంచాయతీల్లో జరిగిన ఎన్‌ఆర్‌ఇజిఎస్‌కు సంబంధించిన పనుల సామాజిక తనిఖీలపై సమావేశాన్ని నిర్వహించారు. దానిలో భాగంగా ఎంపిపి సిహెచ్. దొరబాబు, ఎంపిడిఒ రామన్, పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబుడ్స్‌మెన్ ఎం.జ్యోతి హాజరయ్యారు. ప్రతి గ్రామానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన పనులు, చేయాల్సిన పనులను వివరించారు. మండలంలో ఎక్కువగా నాటిన మొక్కలను సరైన రీతిలో పెంచాలని పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఎపిఒ గంగాభవాని, ఎన్‌ఆర్జిఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలో రూ.27 కోట్ల విలువైన పనులు జరిగాయని, సుమారు రూ.45 వేలకు పైగా రికవరీ చేశామన్నారు. అప్రమత్తంగా పనిచేసి ఉపాధి కూలీలకు హాజరు తదితర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాలంటీర్లుగా పనిచేసే వారు వారానికి మూడు రోజులు మాత్రమే ఉపాధి పనికి రావాలన్నారు. అంతకంటే ఎక్కువ రోజులు వస్తే పనులు ఇవ్వబోమన్నారు. ఎర్రంపాలెంలో ఇద్దరు పేర్లు కలిసి ఉండడంతో ఒకరికి రావాల్సిన డబ్బులుమరొకరికి ఇవ్వడంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎపిఒ గంగాభవాని, పిఆర్‌జెఇ.శ్రీనివాస్ సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పోతుల శిరీష, తరంగణి, ఎన్‌ఆర్‌ఈఎస్ ఈసీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం. 15/2022

బిట్వీన్:
తాడ్డి సోమరాజు ...పిటీషనర్

అండ్

బండారు ముత్యాలమ్మ వగైరాలు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు:
R-1: బండారు ముత్యాలమ్మ, భర్త: వెంకట సుబ్బారావు, వయస్సు 48 సం॥లు, బిజినెస్, పేటపల్లెం, మొగల్తూరు మండలం.
R-2: కందాల పెద్దిరాజు, తండ్రి: వెంకట ముత్యం, వయస్సు 65 సం॥లు, గొల్లగూడెం, మొగల్తూరు మండలం.
R-3: చెన్నశెట్టి సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, వయస్సు 56 సం॥లు, మహదేవపట్నం గ్రామం, ఉండి మండలం.
R-4: జంపన లక్ష్మి, భర్త: సూర్యం, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-5: అంగర ధనమ్మ, భర్త: సత్యనారాయణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-6: పిన్నంరాజు కుమారి, భర్త: ప్రసాద్ రాజు, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-7: పిన్నమరాజు బలరామరాజు, తండ్రి: వెంకటరామరాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-8: వెగన్న కృష్ణ వేణి, భర్త: సూర్యనారాయణ రాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-9: చేబోలు పార్వతి, భర్త: సత్తిబాబు, వయస్సు 40 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-10: దూళ్ళ కుమారి, భర్త: వీరాస్వామి, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-11: చిట్టిబొమ్మల లక్ష్మి, భర్త: శ్రీను, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-12: నిమ్మల విజయ, భర్త: మహంకాళి, వయస్సు 47 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-13: నిమ్మల వరలక్ష్మి, భర్త: రాంబాబు, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-14: చింతలపాటి హైమావతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 60 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-15: బందుల ప్రసన్న, భర్త: రామకృష్ణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-16: ఆరేటి భవాని, భర్త: వేణు గోపాలరావు, వయస్సు 55 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-17: మిద్దే మంగ, భర్త: పుల్లయ్య, వయస్సు 30 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-18: బొల్ల కుమారి, భర్త: సీతారామయ్య, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-19: జంపన సీతారామరాజు, తండ్రి: సత్తిరాజు, వయస్సు 60 సం॥లు, కైకలూరు గ్రామం, కైకలూరు మండలం.
R-20: ది అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పిటీషనరుగా ఇన్సాల్వెంటుగా డిక్లేరు చేయమని 20వ రెస్పాండెంటు ద్వారా పిటీషను 'బి' షెడ్యూలు ఆస్తి ప్రాఫిట్స్‌ని 1 టు 19 రెస్పాండెంట్స్‌కి పంచమని పైకోర్టు నందు ఇన్సాల్వెంటు పిటీషను దాఖలు చేసియున్నాడు. కావున మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు ఉన్న ఎడల **ది.23-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాదితో గాని పై కోర్టు నందు హాజర అయ్యి మీ వాదనను తెలుపుకోవలెను.** లేని ఎడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెద్దాపురం, **అత్తిలి ప్రభుజీ**
06-12-2022. అడ్వకేట్, పెద్దాపురం.

పైడా కళాశాలలో ఉత్సాహంగా ఆక్వాటెరేన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

పైడా కళాశాలలో ఆక్వాటెరేన్ 2కె22 కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పటవల పైడా విద్యా సంస్థలో రెండు రోజులపాటు పైడా విద్యా సంస్థలు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పైడా విద్యాసంస్థల సెక్రటరీ నిత్యశ్రీరామ్ మాట్లాడుతూ కళాశాలతో పాటు రెండు జిల్లాల్లోని సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ ఆక్వాటెరన్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న రైతాంగంతో విద్యార్థులు చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల రైతులకు చేపలు రొయ్యల సాగుపై అవగాహన కల్పించేందుకు, వివిధ శాస్త్రవేత్తల ద్వారా సాగులో మెలకువలు తెలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు హెచ్‌ఒడి సతీష్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చేపలు, రొయ్యలు వంటకాలు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రొయ్యలు, చేపల పెంపకం, ఉపయోగించే ఫీడ్, యాంటీబయోటిక్స్ లేకుండా ప్రోబయోటిక్స్ ఉపయోగం అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనను పైడా కళాశాల కరెస్పాండెంట్ పైడా శ్రీరామ్, సెక్రటరీ నిత్య శ్రీరామ్, పైడా కళాశాల డీన్ వీరభద్రరావు, ఫిషరీస్ హెచ్‌ఒడి. సతీష్ సందర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Plaintiffs
And
Murari Vijayalakshmi and 7 others ...Defendants

Defendant No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై O.S.No. 376/2021 లో Plaintiffs అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు దావా లో Defendants అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Partition నిమిత్తం దావా దాఖలు చేసినారు. సదరు పై నెంబరు O.S లో మీరు మూడవ ప్రతివాది Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపించిననూ ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై O.S.No. 376/2021 లో మీకు దావా సమన్లు జారీ చేయటం అయినది. కావున సదరు పై నెంబరు O.S పై ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Plaintiffs
Machilipatnam

నకిలీ వైద్యులపై చర్యలు తప్పవు : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో నకిలీ వైద్యులు, నకలీ వైద్య ధవ పత్రాలతో ఆసుపత్రులను నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నకిలీ డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా ఆసుపత్రి నిర్వహించి, వైద్యం చేస్తూ ఒకరి మరణానికి కారణం అయిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యిందన్నారు. ఈ మేరకు జిల్లాలో తనికీలను ముమ్మరం చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో నకిలీ వైద్య సేవలు అందించే ఆసుపత్రులు నిర్వహించే వారి వివరాలు సమగ్రంగా సేకరించడం కోసం క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాలతో, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అటువంటి వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం జిల్లాలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని, అవసరం అయితే మరిన్ని బందాల ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నివేదిక అందించాలన్నారు. ఈ బందాల్లో వైద్య, ఆరోగ్య శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారన్నారు. తనిఖీలు క్షేత్ర స్థాయిలో చేపట్టే సందర్భంలో చెక్ లిస్ట్ రూపొందించడం కీలకమన్నారు. జిల్లాలో గత 5, 6 సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన ఆసుపత్రుల్లో తనిఖీ చేపట్టి, తదుపరి మిగిలిన ఆసుపత్రుల రికార్డులను సమగ్రంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి ప్రభుత్వ నింధనలకు లోబడి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. రెన్యూవల్ కోసం పెండింగ్‌లో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో డిఎంఅండ్‌హెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, ఐఎంఎ సభ్యులు ఎస్.గురుప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ, స్వచ్ఛంద సంస్థ తరపున జక్కంపూడి విజయలక్ష్మి ఉంటారన్నారు. కేసుల నమోదుపై పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఒ, ఐఎంఎ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.